జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ జాతీయ స్థాయి
పోటీలకు బోనకల్లు క్రీడాకారులు

ఎంపికైన క్రీడాకారులు

బోనకల్లు, మార్చి 9: జాతీయస్థాయి జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు బోనకల్లు క్రీడాకారులు ఎంపికయ్యారని బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోచ్ అమరేషు లింగయ్య తెలిపారు. ఈ నెల 8వ తేదీన హైదరాబాద్‌లోని ఏఎస్ఆర్ నగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ ఫైనల్ ఎంపికలో బోనకల్లుకు చెందిన ముగ్గురు క్రీడాకారులు ఎంపికయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న టీ జ్యోతిర్మయి, టీఎస్‌డబ్ల్యూఆర్‌లో 9వ తరగతి చదువుతున్న కే రూప, ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్ఆర్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న జే ఓంకార్‌ను ఎంపిక చేశారు. ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగుతున్న జాతీయ పోటీల్లో వీరు ఆడనున్నట్లు ఆయన తెలిపారు. వీరి ఎంపిక పట్ల జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు, క్రీడాకారులు అభినందించారు.

మేడేపల్లి పాఠశాలకు వెండి పతకం

ముదిగొండ, మార్చి 9: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదర్శ స్పోర్ట్స్ ఫౌండేషన్, ఫుట్‌బాల్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7, 8 వ తేదీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో మండలంలోని మేడేపల్లి పాఠశాల విద్యార్థినులు వెండి పతకం సాధించారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం నగర కార్పొరేటర్ ప్రశాంత లక్ష్మి విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీఈటీ కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ రివర్స్ పోటీలు ప్రారంభం

ఎర్రుపాలెం, మార్చి 9: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహిస్తున్న రెండు జిల్లాల స్థాయి ట్రాక్టర్ రివర్స్ పోటీలను శివాలయం చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, పెద్దగోపవరం సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దమళ్ల మోహన్‌రావు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో దాతలు శీలం పట్టాభి సీతారామిరెడ్డి, చీడం భిక్షపతి, పరమేశ్వరరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేయూ దూరవిద్య ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 9: కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ, పీజీ డిప్లామా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కోఆర్డినేటర్ గోపి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం లేకుండా ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తులు అందజేయాలన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి సెమిస్టర్ విధానం అమలు చేస్తామని, వివరాలకు 9849250633 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నేడు 'లావా' ఆవిష్కరణ

తిరుమలాయపాలెం, మార్చి 9: మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన యనగందుల దేవయ్య రచించిన 'లావా' పుస్తకాన్ని ఆదివారం ఖమ్మంలోని ఐఎంఏ హాల్‌లో ప్రొఫెసర్ కోదండరామ్, దేశపతి శ్రీనివాస్ ఆవిష్కరిస్తారు. అనంతరం దేవయ్యను పలువురు సన్మానిస్తారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **సామినేని రమేష్**, S/o : (లేటు) **నరసింహారావు**, **వయస్సు** : 32 సం॥లు, **వృత్తి** : ప్రైవేటు ఉద్యోగం, **నివాసం** : ఇ.నెం. 1-6/1, మామునూరు, ఎర్రుపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిష్ట్రారు వారికి చెందిన మధిర సబ్ రిజిష్ట్రారు వారి అధికార ప్రాంతములో ఖమ్మం జిల్లా పరిషత్ ఎర్రుపాలెం మండల పరిషత్ మామునూరు గ్రామ రెవిన్యూ రికార్డునకు చెందిన మామునూరు గ్రామ పంచాయితీ ఏరియాలోని ఇ.నెం. 1-82 (ఎసెస్మెంట్ నెం. 100) గా గల ఆర్.సి.సి. డాబా నిర్మాణ వైశాల్యం చ॥అ॥ 540లు, ఎ.సి.సి. నిర్మాణ వైశాల్యం చ॥అ॥ 171లు, ఆర్.సి.సి. టాయిలెట్స్ నిర్మాణ వైశాల్యం : చ॥అ॥ 71.25లు అందుగల కరెంటు మీటరు, నీటి పంపు యుక్తముగా గల మొత్తం స్థల విస్తీర్ణం : చ॥గ॥ 433.03 లు, **డాక్యుమెంట్ నెం. 533/2024** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణము** : గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : డొంక రోడ్డు, **ఉత్తరము** : నేరేళ్ళ సత్యనారాయణ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బాణోత్ నరేష్**, S/o : **మల్సూర్**, **వయస్సు** : 28 సం॥లు, **నివాసం** : ఇ.నెం. 3-77, రాజ్యతండ గ్రామం, ఇమ్మపాలెం, కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, వైరా సబ్ రిజిష్ట్రార్ వారి అధికార పరిధిలో కొణిజర్ల మండలం, కొణిజర్ల మండల పరిషత్, అమ్మపాలెం గామరెవిన్యూకు చెందిన రాజ్యతండా గ్రామ పంచాయితీలో చేరిన రాజ్యతండా గ్రామం నందు ఖాళీ నివేశన స్థలము విస్తీర్ణం : 149.7 చ॥గ॥లు అందుగల ఇల్లు Assessment No: 269, ఇ.నెం. 3-69గా గల ఎ.సి.సి. నిర్మాణ వైశాల్యము (L&B)తో కలిపి 354.0 చ॥అ॥లు, ఇట్టి గృహము యొక్క వయస్సు : 15సం॥లు, వార్షిక అద్దె : రూ.5000/-, విద్యుత్ సర్వీసు మీటరు మరియు గ్రామ పంచాయితీ వారి నీటిపంపు యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 625/2024**గల అట్టి స్థిరాస్తి గృహసహిత నివేశన స్థలము హద్దులు : **తూర్పు** : G.P. రోడ్డు, **పడమర** : బి.నాగేశ్వర్ రావు గారి ఇల్లు, **ఉత్తరం** : యం.చిన్న గారి ఇల్లు, **దక్షిణం** : బి.శ్రీను గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గోపి కొండపల్లి**, S/o : **వెంకటేశ్వర్లు**, **వయస్సు** : 24 సం॥లు, **నివాసం** : ఇ.నెం. 12-227, బ్రాహ్మణపల్లి (అగ్రహారం), వైరా, వైరా మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిష్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిష్ట్రారు వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా పరిషత్, వైరా మున్సిపాలిటీలో చేరిన (బ్రాహ్మణపల్లి (అగ్రహారం) గ్రామ రెవిన్యూకు చెందిన నివేశన స్థలము విస్తీర్ణం చ॥గ॥ 226-11లు ఇందుకు సరియగు చ॥మీ॥ 189-05లు అందు గల ఇ.నెం. 12-219/Aగా గల గృహము యొక్క ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 471-60లు మరియు ఏ.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 276-00లు, అట్టి గృహము యొక్క వయస్సు : 10సం॥లు వార్షిక అద్దె రూ. 36,000/-లు, అట్టి గృహము యొక్క విద్యుత్ సర్వీస్ మీటరు మరియు మున్సిపాలిటీ వారి నీటి పంపు యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 703/2024** అట్టి గృహసహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : బుగ్గినేని నాగమణి గారి స్థలము (12-219) **పడమర** : బుగ్గినేని రాముడు గారి గృహము, **ఉత్తరము** : మున్సిపాలిటీ రోడ్డు, **దక్షిణము** : మున్సిపాలిటీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కంకణాల సుజాత**, W/o : **బసవయ్య**, **వయస్సు** : 41 సం॥లు, **నివాసం** : కొణిజర్ల గ్రామము, కొణిజర్ల మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిష్ట్రేషన్ డిస్ట్రిక్ట్ వైరా సబ్ రిజిష్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, కొణిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామపంచాయితీలో చేరిన సింగరాయపాలెం గ్రామ రెవిన్యూ రికార్డులో చేరిన నివేశన స్థలము విస్తీర్ణము చ॥గ॥. 437.63లు ఇందుకు సరియగు చ॥మీ॥ 365.90లు అందుగల ఇ.నెం. 7-21గా గల గృహము అట్టి గృహము యొక్క ఏ.సి.సి. నిర్మాణ వైశాల్యము : 400Sq.Ft, వయస్సు : 5 సం॥లు వార్షిక అద్దె రూ. 6,000/-లు, **డాక్యుమెంట్ నెం. 565/2024**గల అట్టి స్థిరాస్తి గృహసహిత నివేశన స్థలము హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితి రోడ్డు, **పడమర** : గ్రామ పంచాయితి రోడ్డు, **ఉత్తరం** : కంకణాల వెంకటి గారి ఇల్లు, **దక్షిణం** : దాసరి లక్ష్మణ ఖాళీ స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పాతూరి నాగరాజు**, S/o : **కృష్ణ**, **వయస్సు** : 36 సం॥లు, **నివాసం** : జమలాపురం గ్రామం, ఎర్రుపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిష్ట్రేషన్ డిస్ట్రిక్ట్ మధిర సబ్ రిజిష్ట్రర్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా పరిషత్ ఎర్రుపాలెం మండల పరిషత్ జమలాపురం గ్రామ పంచాయితీ ఏరియాలోని జమలాపురం గ్రామము నందు గల ఇ.నెం. 4-80గా గల ఆర్.సి.సి. గృహము నిర్మాణ వైశాల్యము టాయిలెట్స్‌తో సహా చ॥అ॥ 140లు, కరెంటు మీటరు, నీటి పంపు యుక్తముగా గల మొత్తం విక్రయాస్తి స్థలం విస్తీర్ణం చ॥గ॥ 96, **డాక్యుమెంట్ నెం. 2101/2022** అట్టి స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : పెరుమాళ్ళ లక్ష్మి కుమారి గారి ఇంటి దారి, **దక్షిణము** : ఆర్ & బి రోడ్డు, **పడమర** : కాకరాల హరీష్ కుమార్ గారి ఇల్లు, **ఉత్తరము** : పెరుమాళ్ళ లక్ష్మి కుమారి గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కనువిందుగా కల్యాణోత్సవం

కారేపల్లి: కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు

ఎర్రుపాలెం: హోమం నిర్వహిస్తున్న అర్చకులు

ఖమ్మం రూరల్, మార్చి 9: మండలంలోని తీర్థాల (కూడలి) గ్రామంలో శనివారం రెండో రోజు జాతర కొనసాగింది. శుక్రవారం అర్ధరాత్రి పార్వతి, పరమేశ్వరుల కల్యాణం కన్నుల పండుగ జరిగింది. శనివారం ఉదయం అర్చకులు, ఆలయ ఈవో శేషయ్య, గ్రామస్తులు ప్రత్యేక అభిషేకం, హోమాలు, ఓపోసనం, బలిహరణం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయం ప్రాంగణం, మాడవీధుల్లో ఊరేగింపు (గ్రామోత్సవం) నిర్వహించారు. జాతర పర్యవేక్షణ అధికారి, తహసీల్దార్ రాంప్రసాద్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. సీఐ రాజిరెడ్డి, ఎస్సై సురేశ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. డిప్యూటీ సీఎం మల్లు బట్టీ విక్రమార్క సతీమణి మల్లు నందిని స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు.

కూసుమంచి, మార్చి 9: కూసుమంచి శివాలయంలో శుక్రవారం అర్ధరాత్రి శిపార్వతుల కల్యాణాన్ని భక్తుల నడుమ అర్చకులు నిర్వహించారు. కల్యాణంలో డీసీపీ గణేశ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి సతీమణి మల్లు నందినీ, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్, కాంగ్రెస్ నాయకులు, భక్తులు శివుడిని దర్శించుకున్నారు.

ఎర్రుపాలెం, మార్చి 9: మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలోని దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు, పురోహితులు బ్రహ్మశ్రీ కాషావజుల నరసింహమూర్తి శనివారం కుంకుమపూజ, రుద్రాభిషేకం నిర్వహించారు. అమ్మవారికి మహిళలు కుంకుమపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, శివాలయం ఫౌండర్ అయిలూరి అంకిరెడ్డి, రుద్ర హోమం దాత తల్లపురెడ్డి అంకాలరెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దమళ్ల మోహన్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్, మార్చి 9 : మహా శివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం అర్ధరాత్రి మండల పరిధిలోని బుగ్గపాడులో శ్రీఅన్నపూర్ణా సహిత మోక్ష రుద్రేశ్వర స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు తుమ్మూరి శ్రీరామప్రసాద్, బొడ్డు శివరామకృష్ణ, తుమ్మూరి శ్రీనుబాబు, ఆలయ పూజారి వెల్లటూరి ప్రసాదాచార్యులు, ట్రస్టు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కూసుమంచి: శివుడిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం భట్టి సతీమణి నందిని

వైరా టౌన్: స్నానాల లక్ష్మీపురంలో మజ్జిగ ఇస్తున్న సీపీఎం నాయకులు

గ్రామాల అభివృద్ధికి కృషి

వేంసూరు, మార్చి 9 : గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. శనివారం వేంసూరు, మర్లపాడు, రాయుడుపాలెం, మొద్దులగూడెం, బీరాపల్లి, కుంచపర్తి, శంభునిగూడెం, కే.జీ.మల్లెల గ్రామాల్లో సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి, గొర్ల వెంకటప్పరెడ్డి, ఎండీ ఫైజుద్దీన్, కాసర చంద్రశేఖర్‌రెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మర్లపాడు ఎంపీటీసీ మందపాటి రాఘవరెడ్డి, ఫక్రుద్దీన్, గడిపల్లి శ్రీనివాసరావు, కుక్కపల్లి శ్రీనివాసరావు, మర్లపాడు మాజీ సర్పంచ్ భీమిరెడ్డి పావని, అధికారులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

సత్తుపల్లి, మార్చి 9 : పట్టణంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త మల్లిరెడ్డి మురళిరెడ్డి మాతృమూర్తి వీరరాఘవమ్మ(90) శనివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ వారి ఇంటికి వెళ్లి వీరరాఘవమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

ఎద్దుల పోటీలు ప్రారంభం

మధిర, మార్చి 9: మహాశివరాత్రి పండుగ పురస్కరించుకొని మధిరలో నిర్వహిస్తున్న ఉభయ రాష్ట్రాల ఎద్దుల పోటీలను శనివారం మధిర సీఐ మధు ప్రారంభించారు. ఉభయ రాష్ట్రాల నుంచి 16 జతల ఎడ్లు పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీలు రెండు రోజుల పాటు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, మాజీ చైర్మన్ పాటి బండ్ల సత్యంబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, సూరంశెట్టి కిశోర్, యన్నం కోటేశ్వరరావు, మొండితోక సుధాకర్, ఆలయ ఈవో జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

త్రివేణి విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 9: నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభా పరీక్షల్లో సత్తా చాటారని ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. పాఠశాలకు చెందిన టెన్త్ విద్యార్థి మోక్షిత్‌సాయి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడన్నారు. మోక్షిత్‌ను డైరక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, స్వప్న, ముస్తఫా, అశోక్, చార్లెస్, సందీప్ అభినందించారు.

'న్యూవిజన్'లో వార్షిక క్రీడోత్సవం

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 9: నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. లెఫ్టినెంట్ కల్నల్ నవీన్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. బాలికలు విద్యతో పాటు క్రీడారంగంలో రాణిస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ చుంచు గోపాలకృష్ణ ప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ కార్తీక్, ఫైనాన్స్ డైరెక్టర్ సీహెచ్ గోపిచంద్, ప్రిన్సిపాల్ అబాద్‌అలీ, మైఖేల్, మాధవి, శ్రీలేఖ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కబడ్డీ పోటీలు

హోరాహోరీగా తలపడుతున్న ఇరు జట్లు

చింతకాని, మార్చి 9: మండలంలోని నేరడ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు రెండోరోజు శనివారం జరిగాయి. ఆదివారం పోటీలు ముగుస్తాయని నిర్వహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, శివాలయ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మేడారం ప్రసాదం పంపిణీ

మేడారం ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్న డీఎం రాజ్యలక్ష్మి

కల్లూరు, మార్చి 9 : ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా బుక్ చేసుకున్న మేడారం ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని శనివారం సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్‌కే మునీర్‌పాషా ప్రారంభించారు. జాతరకు వెళ్లలేని వారి ఇంటివద్దకే ప్రసాదాన్ని పంపిణీ చేయాలనే సంకల్పంతో ఆర్టీసీ రూ.299తో బుకింగ్ ప్రారంభించింది. సత్తుపల్లి డిపో పరిధిలో బుకింగ్ చేసుకున్న భక్తులకు ప్రసాద పంపిణీని ప్రారంభించిన డీఎం మాట్లాడుతూ అతితక్కువ ఖర్చుతో వేగంగా, భద్రంగా వస్తువులను రవాణా చేసేందుకు టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో విలేజ్ బస్సు ఆఫీసర్ కిన్నెర ఆనందరావు పాల్గొన్నారు.

పేద రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం

రఘునాథపాలెం, మార్చి 9: ఇటీవల మృతిచెందిన పలువురు పేద రైతు కుటుంబాలకు హైదరాబాద్‌కు చెందిన వివేకానంద సేవా సంస్థ ఆర్థిక సాయం అందజేసింది. రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం నిమిత్తం వైస్ ఎంపీపీ గుత్తా రవి, ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు ట్రస్ట్‌కు సిఫారసు చేశారు. స్పందించిన ట్రస్ట్ బాధ్యులు 22మందికి ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున రూ.11లక్షలు సమకూర్చగా శనివారం వైస్ ఎంపీపీ గుత్తా రవి అందజేశారు. మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుండ్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నామా ఫ్లెక్సీల చించివేతపై ఫిర్యాదు

వైరా టౌన్/రూరల్, మార్చి 9: మండలంలోని గండగలపాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన ఎంపీ నామా స్వాగత ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం తెల్లవారు జామున చించివేశారు. స్నానాల లక్ష్మీపురం గ్రామంలో మహాశివరాత్రి వేడుక సందర్భంగా వైరా-స్నానాల లక్ష్మీపురం మార్గంలో వీటిని బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీలు చించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, ముళ్ళపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జున్‌రావు, మాదినేని దుర్గాప్రసాద్, ఏదునూరు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

కొణిజర్ల, మార్చి 9: మండలంలోని తనికెళ్ల గ్రామస్తుడు బొడ్డు శంకర్‌రావు ఇటీవల మృతిచెందాడు. ఆయన కుటుంబానికి ఉపాధ్యాయులు, స్నేహితులు కలిసి శనివారం రూ.82వేల నగదు, 75 కేజీల బియ్యం అందించారు. దొడ్డా సీతారామయ్య, సాధు లక్ష్మణ్‌రావు, సాదు, భద్రగిరి, అనంతోజు పుల్లాచారి, కొణతం ఉమాశంకర్, రాయల నరసింహారావు, నెమలికొండ పుల్లాచారి, యర్రా బాబు, షేక్ కరీం, షరీఫ్ పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన

చింతకాని, మార్చి 9: మండలంలోని ప్రొద్దుటూరు-పాతర్లపాడు, లచ్చగూడెం-రాఘవాపురం, రాఘవాపురం-అల్లీపురం, రాఘవాపురం-స్టేడియం రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం శంకుస్థానలు చేస్తారని అధికారులు తెలిపారు.

జమలాపురం ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం, మార్చి 9: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో సర్వాంగాభిషేకం అర్చకులు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధ